# నేటి బాలలకు
# నీతి కథలు



## మీగడ వీరభద్రస్వామి

# తల్లిప్రేమ



దండకారణ్యంలోని ఒక కొలనులో ఒక తల్లి ముసలి ఉండేది. దానికి మూడు పిల్ల మొసళ్ళు ఉండేవి. తాను వేటాడిన జంతువుల గుండెకాయల్ని తినిపించి, పిల్లల్ని గారాబం చేస్తూ అల్లారుముద్దుగా పెంచుతుండేది తల్లిమొసలి. ఎన్నో జంతువుల గుండెకాయల్ని తిన్న పిల్ల మొసళ్ళకి, తమ సొంత తల్లి గుండెకాయల్నే తినాలనిపించింది. ఆలస్యం చేయకుండా తల్లి మొసల్ని బలవంతంగా కొలను ఒడ్డునున్న పొదల్లోకి లాక్కుపోయి చంపడానికి ప్రయత్నించాయి. సృష్టిలో ఎన్నడూ జరగని విధంగా తల్లి, పిల్లలకు ఆహారంగా మారడం వంటి అరుదైన అవకాశం వచ్చినందుకు తల్లిమొసలి సంతోషించింది. "నాయనలారా నన్ను చంపి నా గుండెకాయల్ని తినే సమయంలో మీరు తగవుపడకండి. ఐకమత్యంగా ఉండి అందివచ్చిన ఆహారాన్ని న్యాయంగా పంచుకోండి" అని సలహా ఇచ్చింది తల్లిమొసలి. తల్లి గొప్ప మనస్సు అర్థంకాని మూర్ఖపు పిల్లమొసళ్ళు అప్పటికే తల్లిని చంపి తినేయడానికి నిర్ణయించుకున్నాయి. అంతలో ఒక పెద్ద ఏనుగుల గుంపు అటువైపు వచ్చింది. యుగయుగాల నుండి బద్ధశతృత్వమున్న ఏనుగులు, మొసళ్ళ పోరాటానికి సిద్ధమయ్యాయి. బలమైన ఏనుగుల గుంపు కొలను వీడి ఒడ్డుకొచ్చి దొరికిపోయిన మొసళ్ళని కుమ్మడం మొదలెట్టాయి. ఏనుగుల చేతిలో తన పిల్లలు చనిపోతాయని భయపడ్డ తల్లిమొసలి, తన శక్తినంతా కూడగట్టుకుని ఏనుగులతో భీకర పోరాటం చేసింది. ఎలాగైతేనేమి తన పిల్లల్ని ఏనుగుల బారినుండి తప్పించి కొలనులోకి పంపేసి, తీవ్రమైన గాయాలతో అతికష్టం మీద కొలనులోకి వెళ్ళింది. పిల్ల మొసళ్ళకి అప్పుడు బుద్ధి వచ్చింది. తల్లి మనసు గొప్పతనం అర్థమయ్యింది, తల్లిని దైవంగా గౌరవించడం నేర్చుకున్నాయి.

**అమ్మ మనసుని నీవు గాయపర్చినా... ఆ గాయం నుండి నీపై అమృతం కురిపిస్తుంది, అదే అమ్మ మనసు గొప్పతనం.**

# అపకారికి ఉపకారం

గోదావరి నదికి కుడి ఎడమలుగా ఉన్న పాపికొండలపై దట్టమైన అడవులు ఉండేవి. కుడివైపు వున్న కొండల అడవుల్లో ఒక మగ పులి ఉండేది. ఒంటరిగా ఉండే ఆ పులికి మంచి సలహాలిచ్చే బంధుమిత్రులే లేకపోవడం వల్ల అనాలోచితంగా అవసరమున్నా లేకపోయినా అమాయక జంతువులను చంపుతుండేది. అంతేకాదు సాధ్యమయినన్ని ఎక్కువ జంతువులను చంపి చరిత్ర సృష్టించాలన్న దుర్బుద్ధితో ఉండేది. ఇక ఎడమవైపు ఉన్న కొండల అడవుల్లో ఒక ఆడపులి ఉండేది. అది కూడా ఒంటరిది కావడంతో మంచి మంచి సూచనలిచ్చే స్నేహితులు, లేకపోవడంతో చెడ్డ ఆలోచనలతో ఉండేది. దొరికిన చిన్నా చితకా జంతువులను చంపేస్తూ ఆనందపడుతుండేది. ఎన్ని ఎక్కువ జంతువులను చంపితే అంతగొప్ప అన్న తప్పుడు అభిప్రాయంతో ఉండేది. ఒక సంవత్సరం వేసవికాలం చాలా తీవ్రమైన ఎండలతో



నదిని, అడవులని మాడ్చి మసిచేసింది. గుక్కెడునీటికై నదిలో ఒక మూలనున్న చిన్న గుంత దగ్గరకు అన్ని జంతువులూ పోవలసివచ్చేది. అయితే పులులు భయంవల్ల ఏ జంతువూ ఒంటరిగా పోయేదికాదు. అనుకోకుండా ఒకరోజు ఆడపులి, మగపులి ఆ గుంత దగ్గరకు నీరు త్రాగడానికి వచ్చాయి. వాటి మధ్య స్నేహం కుదరలేదు సరికదా నేను గొప్పంటే నేను గొప్పని వాదులాడుకున్నాయి. చివరికి భీకర యుద్ధం చేశాయి. సుమారు మూడు రోజులపాటు యుద్ధము చేశాయి. కాకులు, గ్రద్దలు ఇచ్చిన సమాచారంతో నదికి రెండువైపులా ఉన్న అడవుల్లోని అన్ని జంతువులూ, పక్షులూ పులుల యుద్ధం చూడటానికి గుమిగూడాయి. పెద్దపులులు ఐక్యతమాని దెబ్బలాడుకోవడంతో జంతువులకు, పక్షులకు పులులంటే భయంపోయి, వాటి

# తరాలు మారాయి

ఒక అడవిలోకి ఒక ఆవులమంద మేత కెళ్ళింది. ఆ మంద నుండి విడిపోయి ఒక ఆవు దారి తప్పి ఒంటరిదైపోయింది. ఆ అవుని ఒక పులి చూసింది. 'నిన్ను నేను తినేస్తాను' అంది పులి అవును అడ్డగిస్తూ. ఆవు వణికిపోయింది. 'దయచేసి నన్ను చంపవద్దు. నాకు ఒక దూడవుంది. పుట్టి రెండు దినాలే అయ్యింది. దానికి నా పాలు పట్టకపోతే చనిపోతుంది' అంది ఆ ఆవు పులిని బ్రతిమిలాడుతూ. కొన్ని తరాలుగా ఈ కథను నేను వింటూనే ఉన్నాను. మా పూర్వీకుడొకడు నీలాగే బ్రతిమిలాడిపోయి దూడకి పాలిచ్చి తిరిగివచ్చి, ఆవు తన నిజాయితీ చూపుకోగానే విడిచిపెట్టేశాడట. ఇప్పుడు రోజులు మారిపోయాయి. నేను నిన్ను వదిలిపెట్టను. ఈతరం ఆవులమీద నాకు నమ్మకం లేదు అంది పులి. నిజం నామాట విను... నాబిడ్డ పెరిగిపెద్దదై గడ్డిమేయగలిగితే నేనే నీకు ఆహారంగా వస్తాను అంది ఆవు పులిని వేడుకుంటూ. ఎటువంటి పరిస్థితిలోనూ నిన్ను వదలను... నానోటి దగ్గర కొచ్చిన ఆహారాన్ని వదులుకునే మూర్ఖుడునుకాదు అంది పులి. అయితే కనీసం చివరిసారిగానైనా నా దూడకి పాలిచ్చివస్తాను నాకు అనుమతి ఇవ్వు అని ప్రాధేయపడింది ఆవు. కుదరదు నీకు అలా అనుమతి ఇవ్వలేను కానీ చివరిసారిగా నీ బిడ్డకి పాలిచ్చి వెంటనే వస్తానంటే నేనూ నీ వెంటవస్తాను. నిన్నుమాత్రం ఒంటరిగా వదలను అంది పులి తానే తెలివైనదానిలా... ఆవు సరే అంది. ఆవు ముందు నడుస్తుండగా పులి దానివెంట నడిచింది. చాలాదూరం ప్రయాణం చేసిన తరువాత ఆవు తన ఆవులమందలో కలిసింది.

ఆవు వెంట పులి రావడం గమనించిన మందలోని ఎద్దులు, ఆబోతులు ఏమాత్రమూ భయపడకుండా పులిపై దాడికి దిగాయి. వాటికి కొన్ని ఆవులు తోడై పులిని చంపడానికి సిద్దమయ్యాయి. పులి భయంతో వణికిపోయింది. ఆవు 'పులిని చంపవద్దని' తన మందని బ్రతిమిలాడింది. తరాలు మారాయి. ఇక పులులు, క్రూర జంతువుల ఆటలు సాగవు. తినేస్తాను, దూడకి పాలిచ్చి తిరిగి రా అని నీవు ఆదేశిస్తే ఆవు తలాడించి బలైపోవడానికి పాతరోజులు కాదు అని హెచ్చరించి పులిని విడిచిపెట్టాయి. పులి ప్రాణాలు దక్కినందుకు సంతోషించి పారిపోయింది.

# కుక్కే కదా అని...

సింగరాయిదిబ్బ చుట్టుప్రక్కలున్న చిన్న చిన్న ఊళ్లలో ఉన్న కుక్కలన్నీ వారానికొకసారి సింగరాయి దిబ్బ మీద సమావేశమై అడుతూ, పాడుతూ కాలం గడుపుతుండేవి. ఆ ప్రాంతంలో ఉత్తర నగరం అనే పట్టణముండేది. ఆ పట్టణంలో ఒక సర్కస్ కంపెనీ ఉండేది. ఆ సర్కస్ కంపెనీలో ఉత్తమకుమార్ అనే సింహం ఉండేది. ఆ సింహానికి సర్కస్ కంపెనీలో పనిచేయడం బోర్‌కొట్టి సమయం చూసుకొని సర్కస్ కంపెనీ నుండి తప్పించుకొని పారిపోయింది. మనుషులకి కనిపిస్తే బ్రతకడం కష్టమని దూరంగా సింగరాయి దిబ్బమీదకి పోయింది. సరిగ్గా అదేరోజు కుక్కల సమావేశం జరిగిందక్కడ.

కుక్కలు సింహాన్ని చూసి భయపడ్డాయి.

"అన్నా... గిది సింగమే... నే సర్కస్‌లో చూశానే" అంది ఒక కుక్క. కుక్కల నాయకుడు గ్రామ సింహాలతో...

"అవునే గైనా మనమట్లా భయపడరాదే... ధైర్యంగా ఉండండే నేను డీల్ చేసి దాన్ని పారిపోయేటట్లు చేస్తా" అంది కుక్కల నేత గ్రామ సింహం.

"హేయ్... నువ్వు ఎవరు ఎందుకిక్కడికొచ్చావ్... అని గర్జించింది ఉత్తరకుమార్‌ని చూసి గ్రామసింహం. 'నన్ను సింగమంటారే... నేను గదా... అడవికి రాజుని' అని అంది సింహం ఉత్తరకుమార్ గర్వంగా... "అన్నా... ఈ సింగం అబద్ధం మాట్లాడుతుందే... గిదే కదా ఆ సర్కస్‌లో బఫూన్‌లా ఆడతాది.. సర్కాసోడు సెప్పినట్టు సేత్తాది" అంది మరో కుక్క తన నేతతో... అవును నేను సర్కస్ సింహాన్నే... నే ఆడిందే ఆట... పాడిందే పాట... అంది సింహం ఉత్తరకుమార్ గెంతులేస్తూ... అయినా నీకిక్కడ పనేంటే.. ఇది కుక్కల రాజ్యమే అంది కుక్కల నేత గ్రామసింహం... "అమ్మతోడు అడ్డంగా నరికేస్తా... నాకడ్డుసెపితే, నేనెక్కడకైనా రావచ్చు పోవచ్చు" అంది సింహం ఉత్తరకుమార్ కామెడీ గొంతుతో... "అన్నా... మనకిలాగే ఈ సింగమూ సినిమాలు సూత్తందే అందుకే సినిమా డైలాగ్స్ సెబుతుందే" అంది మరో కుక్క తమ నేతతో.... "ఇదిగో సింగమయ్యా! ఇది సర్కస్ కంపెనీ కాదు, ఇది సింగరాయి దిబ్బ అలియాస్ కుక్కల దిబ్బ. మా జోలికొస్తే మటాష్, మటాషైపోతావ్, పైగా సింగిల్‌గా వచ్చావ్" అంది గ్రామ సింహం. "హేయ్...

# తెలుసుకున్న తప్పు

ఓ ఊళ్ళో సోమయ్య అనే షావుకారు ఉండేవాడు. అతనికి చాలా పొలాలు ఉండేవి. ఆ పొలాల్లో చాలామంది జీతగాళ్ళు, కూలీలు పనిచేసేవాళ్ళు. పేరుకు తగ్గట్టే సోమయ్య సోమరి. కూర్చున్న చోటు నుంచి కదిలేవాడు కాదు. ఎప్పుడు కూడా అతను తన భూముల వైపు వెళ్ళేవాడు కాదు. నౌకర్ల మీద వేసి నిశ్చింతగా ఉండేవాడు. నౌకర్లు, తమకు తోచినట్టుగా పనిచేసేవాళ్ళు. కొంతసేపు పనిచేసే వాళ్ళు. మరి కొంతసేపు కాలం వెళ్ళబుచ్చేవాళ్ళు. పొలాలను సరిగ్గా దున్నటం కాని, పైరుకు నీళ్ళు పెట్టడం కాని, ఎరువులు వేయడం కాని, కలుపు మొక్కలు తీయటం కాని చేసేవారు కాదు. విత్తనాలు కూడా సరైన పద్ధతిలో చల్లేవాళ్ళు కాదు. ఇన్ని కారణాల వలన రాను రాను పంటల దిగుబడి తగ్గసాగింది. క్రమేణా పంట నష్టాలతో సోమయ్య కొంతకాలానికే బీదవాడు అయ్యాడు. అదే ఊళ్ళో రామయ్య అనే మరో రైతు, తనకు పొలం, భూమి లేనందువల్ల, సోమయ్య భూముల్నే కౌలుకు తీసుకుని సాగుచేసేవాడు. చాలా కష్టపడి పనిచేసేవాడు. ఎవరిమీద ఆధారపడేవాడు కాదు. పొలాలను చక్కగా దున్నేవాడు. సకాలంలో విత్తనాలు చల్లేవాడు. పొలానికి నీరు పెట్టడం, ఎరువులు వేయటం, కలుపుతీయటం వంటివి ఎంతో శ్రద్ధగా చేసేవాడు. రామయ్యతో పాటు అతని ఇంటిలోని వారందరూ ఎంతో కష్టపడి పనిచేసేవారు. వారి కష్టానికి ప్రతిఫలంగా పంటలు బాగా పండి ధనం బాగా చేతికి వచ్చింది. ఖర్చులన్నీ పోను డబ్బు బాగా మిగిలింది. కొంతకాలానికి రామయ్య బాగా డబ్బు గడించి ధనవంతుడయ్యాడు. సోమయ్య మాత్రం పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయాడు. అప్పుల వాళ్ళ బాధ బాగా పెరగటం వలన తన ఆస్తులన్నీ అమ్మవలసి వచ్చింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే రామయ్య సోమయ్య దగ్గరకు వచ్చి ఇలా అన్నాడు. మీరు పొలాలు అమ్ముతున్నారని తెలిసింది. దయచేసి నాకు అమ్మండి, మిగతా వాళ్ళకంటే ఎక్కువ చెల్లిస్తాను అన్నాడు. రామయ్య మాటలకు సోమయ్య ఆశ్చర్యపోయాడు. ఇన్ని భూములుండే నేను అప్పుల్లో కూరుకుపోయాను. సొంత భూములు లేని నీకు డబ్బెక్కడిది? నీవు నా భూములనే కౌలుకు తీసుకున్నావు కదా! పన్నులు చెల్లించాలి, ఇంటి ఖర్చులు భరించాలి. నా పొలాలు కొనడానికి నీకు డబ్బెక్కడిది అని అడిగాడు. అపుడు రామయ్య ఇలా బదులు చెప్పాడు. నాకెవరూ డబ్బు ఇవ్వలేదు, నేను కష్టపడి సంపాదించినవే. మీ సేద్యానికి, నా సేద్యానికి ఉన్న బేధమేమిటంటే మీరు నౌకర్లని పనికి వెళ్ళండి,

# స్నేహ ఫలితం!

ఒక అడవిలో ఒక కోతి ఉండేది. ఆ కోతి కాకులతో స్నేహం చేసేది. కాకులకు ఆహారంగా పండ్లు, కాయలు, గింజలు తెచ్చిపెట్టేది. కోతి చేసిన మేలుకు ప్రతిఫలంగా కాకులు కోతికి మాంసం ముక్కలు తెచ్చియిస్తుండేది. ఆ కోతి మాత్రం "నేను మాంసం తినను, జీవహింస నాకు నచ్చదు. నేను చేస్తున్న మంచి పనులకు ప్రతిఫలంగా ఏదోఒకటి ఇవ్వడానికి ప్రయత్నించండి, అడవిని కాపాడటానికి ప్రయత్నించండి, మొక్కలు పెంచండి. పర్యావరణాన్ని కాపాడండి, చేసినమేలు మర్చిపోకుండా గుర్తుపెట్టుకోండి చాలు" అంటూ వేదాంత ధోరణిలో మాట్లాడుతుండేది.

కోతి వేదాంతం పూర్తిగా అర్థం కాకపోయినా "కోతి చాలా మంచి మనసుకల మిత్రుడు" అని కాకులన్నీ అనుకుంటుండేవి. ఒకరోజు ఒక పెద్దపులి ఆ అడవికి వచ్చింది. ప్రశాంతంగా యోగనిద్రలో వున్న కోతిని తినేయడానికి సిద్ధమయ్యింది. ఆ పెద్దపులి. కాకులలో అలజడి మొదలయ్యింది. అడవిలోని కాకులన్నీ ఒక్కటై, ఓ పులిరాజా ఆ కోతి జోలికి వెళ్లకండి ఆ కోతి శరీరం నిండా రోగాలు వున్నాయి. ఆ కోతి ఒక భయంకరమైన వ్యాధితో బాధపడుతుంది. దాన్ని తింటే మీకూ రోగంసోకి చనిపోతారు" అని గట్టిగా అరిచి ఘీ పెట్టి చెప్పాయి.

కోతికి మెలుకువ వచ్చి కాకులు తనని అవమానపరుస్తున్నాయి. జబ్బుతో ఉన్నామని పుకార్లు ప్రచారం చేస్తున్నాయని బాధపడుతూ, "ఓ పులిరాజా రండి నన్ను హాయిగా తినేయండి నాకు ఏ రోగమూ లేదు, ఎప్పుడో ముసలితనంతో చనిపోయి మట్టిపాలు అయిపోయేకంటే, ఆరోగ్యంగా వున్నప్పుడే మీలాంటి వీరుడుకి ఆహారంగా అంతం కావడం మంచిది" అంటూ పులిని సాదరంగా ఆహ్వానించింది. ఆ కోతిని చంపవద్దని కాకులు, చంపి తినేయమని ఆ కోతి పదేపదిసార్లు కోరుతుండటంతో ఇక్కడ ఏదో ప్రమాదముందని భావించి పులి అక్కడి నుండి పారిపోయింది.

పులి దూరంగా పారిపోయిన తరువాత కాకులన్నీ కోతి వద్దకు వచ్చి బ్రతిమలాడుతూ "అయ్యా! మమ్మల్ని క్షమించండి. మిమ్మల్ని ఆ పెద్దపులి బారినుండి కాపాడటానికి కావాలనే మీకు ఒంటినిండా జబ్బులున్నాయని ప్రచారం చేయవలసి వచ్చింది. మిమ్మల్ని కాపాడటానికి మాకు మరోమార్గం కనిపించలేదు. మీలాంటి దానగుణ సంపన్నులు, మంచివారు భూమికి భారం కాదు. మీలాంటి సమాజ సేవకులు కలకాలం బ్రతకాలి" అని అన్నాయి. కాకుల ఆలోచనాశక్తిని, ఐక్యతను ఆ కోతి మెచ్చుకుంది. వాటి మధ్య స్నేహం మరికొంత బలపడింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Neti+Balalaku+Neeti+Kathalu**

* * *